క్లుప్తంగా

జాతర ఉత్సవాల్లో ప్రభుత్వ విప్


స్వామివారి కల్యాణంలో ప్రభుత్వ విప్

కథలాపూర్: మండలంలోని పెగ్గెర్లలో శ్రీలక్ష్మీ నృసింహస్వామి జాతరకు, తుర్తి గ్రామంలో శ్రీ ఆంజనేయస్వామి విగ్రహ ప్రతిష్ఠాపన ఉత్స వాలకు మంగళవారం ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ హాజరై ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో నాయకులు కాయితి నాగరాజు, చెదలు సత్యనారాయణ, పాల్తెపు గంగారాం, తదితరులు పాల్గొన్నారు.

రెండు తడులకు నీళ్లిచ్చి రైతులను ఆదుకుంటాం


మాట్లాడుతున్న జువ్వాడి కృష్ణారావు

ఇబ్రహీంపట్నం: రైతుల చేతికి వచ్చిన పంటలు ఎండిపోకుండా ఉండేందుకు ఎస్సారెస్పీ నుంచి కాకతీయ కాలువ ద్వారా 2 తడులకు నీళ్లు ఇప్పిస్తామని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు జువ్వాడి కృష్ణారావు అన్నారు. పంటలు ఎండిపోకుండా ఉండేందుకు ప్రాజెక్టు నుంచి నీటిని విడుదల చేయించాలని కోరగా, వెంటనే స్పందించి ఎస్సారెస్పీ ఎస్‌ఈతో ఫోన్‌లో మాట్లాడారు. రెండు తడులకు నీటిని విడుదల చేయాలని కోరగా, నీటి విడుదలకు హామీ ఇచ్చినట్లు తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గూడ శ్రీకాంత్, ఎంపీటీసీల ఫోరం మండల అధ్యక్షులు పొనకంటి వెంకట్, ఎస్సీ సెల్ అధ్యక్షుడు గంగాధర్, నాయకులు పాల్గొన్నారు.

నాలుగు ఉద్యోగాలు సాధించిన యువతికి సన్మానం


దేదిప్యను సన్మానిస్తున్న మార్కండేయ సేవా సమితి సభ్యులు

మల్లాపూర్: కోరుట్ల పట్టణానికి చెందిన కట్కం దేదిప్య నాలుగు ప్రభుత్వ ఉద్యోగాలు సాధించడం అభినందనీయమని మార్కండేయ సేవా సమితి అధ్యక్షుడు వీరవత్తిని శ్రీనివాస్ అన్నారు. చిట్టాపూర్‌లో మార్కండేయ సేవా సమితి ఆధ్వర్యంలో మంగళవారం దేదిప్యను సన్మానించారు. నాలుగు ప్రభుత్వ ఉద్యోగాలు సాధించడంలో కుటుంబసభ్యుల పాత్ర ఎంతో ఉందని కొనియాడారు. కార్యక్రమంలో మార్కండేయ సేవా సమితి ఉపాధ్యక్షుడు మల్లేష్, సభ్యులు శ్రీకాంత్, ఆనంద్, రాజేష్, నవీన్, నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

కిడ్నీ బాధితురాలికి ఆర్థికసాయం


ఆర్థికసాయం అందిస్తున్న ఆర్య వైశ్యనాయకులు

కోరుట్ల రూరల్: మండలంలోని నాగులపేట గ్రామానికి చెందిన సంగం అరుణ కిడ్నీ వ్యాధితో బాధపడుతూ కరీంనగర్‌లోని ఆస్పత్రిలో చికిత్స పొందుతోంది. ఆమె ఆర్థిక పరిస్థితిని తెలుసుకుని మండల ఆర్య వైశ్య సంఘం అధ్యక్షుడు భూసం సతీశ్ ఆధ్వర్యంలో రూ.17,011 జమ చేసి అరుణ కుటుంబ సభ్యులకు మంగళవారం అందజేశారు. కార్యక్రమంలో ఆర్య వైశ్య సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కటుకం రాజేశ్ కుమార్, గోలి ప్రవీణ్, ఎలగందుల భద్రయ్య పాల్గొన్నారు.

క్రీడాకారిణికి రూ.2.50 లక్షల సాయం

ధర్మపురి: హాంకాంగ్‌లో మే 5న జరగనున్న పవర్ లిఫ్టింగ్ పోటీల్లో పాల్గొనడానికి వెళ్తున్న క్రీడాకారిణి స్వప్నికకు అండగా ఉంటామని ధర్మపురి ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ అన్నారు. పవర్ లిఫ్టింగ్‌లో రాష్ట్ర, జాతీయ స్థాయిలో పతకాలు సాధించిన స్వప్నికను సన్మానించారు. స్వప్నిక సుమారు 45 పతకాలు సాధించి రాష్ట్రానికే గర్వకారణంగా నిలుస్తోందని అభినందించారు. హాంకాంగ్ వెళ్లేందుకు అయ్యే ఖర్చులను కాంగ్రెస్ మండల అధ్యక్షుడు సంగనభట్ల దినేష్ సూచనల మేరకు సాఫ్ట్‌వేర్ బృందం ఇందారపు కిరణ్, మిత్రబృందం రూ.2లక్షలు, విప్ రూ.50 వేలు సమకూర్చారు.


కోరుట్ల మండలం యూసుఫ్‌నగర్‌లో ఉగాది పచ్చడి పంపిణీ


మల్లాపూర్ హనుమాన్ ఆలయంలో పంచాంగ శ్రవణం


అల్లీపూర్‌లో ఉగాది పచ్చడితో ఊరేగింపుగా వస్తున్న గ్రామస్తులు

ఘనంగా ఉగాది వేడుకలు

జగిత్యాల/జగిత్యాల రూరల్/జగిత్యాలజోన్/కోరుట్ల/కోరుట్ల రూరల్/మెట్‌పల్లి/పెగడపల్లి/ఇబ్రహీంపట్నం/రాయికల్/ కథలాపూర్/ సారంగాపూర్/మల్లాపూర్/మల్యాల/గొల్లపల్లి: క్రోధి నామ తెలుగు నూతన సంవత్సర ఉగాది వేడుకలు జిల్లా వ్యాప్తంగా మంగళవారం ఘనంగా జరిగాయి. జిల్లా కేంద్రం, పట్టణాలు, మండల కేంద్రాలు, గ్రామాల్లో ఉగాది సందర్భంగా పంచాంగ శ్రవణం నిర్వహించారు. ప్రజలు తీపి వంటకాలు షడ్రుచులతో ఉగాది పచ్చడి చేసి అందరికీ పంచిపెట్టారు. పలు కుల సంఘాలు, గ్రామాల్లో రచ్చబండలు, కూడళ్లు, ఆలయాల్లో పచ్చడి పంపిణీ, పంచాగ శ్రవణం చేపట్టారు.ప్రజలు ఉదయాన్నే ఆలయాలకు చేరుకుని ప్రత్యేక పూజలు చేశారు. రైతులు వ్యవసాయ పనులకు సాగుబడి చేశారు. కార్యక్రమాల్లో ప్రజాప్రతినిధులు, నాయకులు, కుల సంఘాలు, వేద పండితులు, భక్తులు పాల్గొన్నారు.


కోరుట్ల అయ్యప్ప ఆలయంలో పంచాంగ శ్రవణం


సిరికొండలో రాజరాజేశ్వరస్వామి ఆలయంలో ఉగాది పచ్చడితో భక్తులు


మెట్‌పల్లిలో ఉగాది పచ్చడి పంపిణీ చేస్తున్న మాజీ ఎమ్మెల్యే


కోరుట్ల పద్మశాలీ భవనంలో పంచాంగ శ్రవణం


సారంగాపూర్: దుబ్బరాజన్న ఆలయంలో పంచాంగ శ్రవణం


మల్యాల మండల కేంద్రంలో ఉగాది వేడుకలు


మల్లాపూర్‌లో ఉగాది పచ్చడి పంపిణీచేస్తున్న వీహెచ్‌పీ బజరంగ్ దళ్ నాయకులు


ఉగాది పచ్చడి పంపిణీ చేస్తున్న ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి


జగిత్యాలలో ఉగాది పచ్చడి పంపిణీ చేస్తున్న వీహెచ్‌పీ నాయకులు


ఇబ్రహీంపట్నం ఆంజనేయస్వామి ఆలయంలో ఉగాది వేడుకలు


పెగడపల్లి శివాలయంలో పంచాంగ శ్రవణం


గొల్లపల్లిలో పంచాంగ శ్రవణం

ఘనంగా వేంకటేశ్వరస్వామి జాతర ఉత్సవాలు

ఇబ్రహీంపట్నం: మండలంలోని వర్షకొండలో ఉగాది పండుగను పురస్కరించుకుని మంగళవారం వేంకటేశ్వరస్వామి జాతర ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. కోరుట్ల మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు ప్రత్యేక పూజలను చేసి, మొక్కులు చెల్లించుకున్నారు. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు జువ్వాడి కృష్ణారావుకు ఆలయ కమిటీ సభ్యులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. ఆలయంలో ప్రత్యేక పూజలను చేసి ఆయన మొక్కులు చెల్లించుకున్నారు. కార్యక్రమంలో ఎంపీటీసీల ఫోరం మండల అధ్యక్షుడు పొనకంటి వెంకట్, బీఆర్ఎస్ పార్టీ నాయకులు తుక్కరాం, నడ్పి రాజన్నపాల్గొన్నారు.

తుంగూర్ రాజేశ్వరస్వామికి ఊరేగింపు సేవ

సారంగాపూర్: బీర్‌పూర్ మండలం తుంగూర్ గుట్ట రాజేశ్వరస్వామి ఆలయంలో ఉగాది సందర్భంగా శ్రీరాజరాజేశ్వరస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా స్వామివారిని కొండ కిందికి తీసుకువచ్చి మంగళవాయిద్యాలతో తుంగూర్‌లో ఊరేగింపు సేవ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అంజనేయస్వామి దీక్షాపరులతోపాటు, ఆలయ అర్చకులు రాజన్న, ప్రవీణ్, ఆలయ చైర్మన్ కొల్లూరి ప్రభాకర్, ఎంపీటీసీ ఆడెపు మల్లీశ్వరి, మాజీ సర్పంచ్ గుడిసె జితేందర్, భక్తులు పాల్గొన్నారు.


వెల్లులలో లక్ష్మీనరసింహస్వామి రథోత్సవంలో భక్తులు


తుంగూర్‌లో స్వామివారికి ఊరేగింపు సేవ

ఘనంగా శ్రీలక్ష్మీ నరసింహస్వామి జాతర

మెట్‌పల్లిరూరల్: మెట్‌పల్లి మండలం వెల్లులలో అక్కపెల్లి లక్ష్మీనరసింహాస్వామి జాతర మంగళవారం ఘనంగా జరిగింది. ఆలయంలో ప్రత్యేక పూజలు,అభిషేకాలు, స్వామివారి కల్యాణం నిర్వహించారు.రాత్రి రథోత్సవానికి భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై మొక్కులు తీర్చుకున్నారు. బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు–సరోజన దంపతులు, కాంగ్రెస్ నాయకుడు జువ్వాడి కృష్ణారావు స్వామి వారిని దర్శించుకున్నారు. కార్యక్రమంలో గ్రామస్తులు,భక్తులు పాల్గొన్నారు.

ఘనంగా వేంకటేశ్వర స్వామి రథోత్సవం

బుగ్గారం: మండలంలోని చందయ్యపల్లె కొండపై వెలిసిన శ్రీవేంకటేశ్వరస్వామి కల్యాణం, రథోత్సవాన్ని ఉగాది సందర్భంగా ఘనంగా నిర్వహించారు. ఉదయం 10.30గంటలకు కల్యాణం జరిపించారు. రాత్రి ఎనిమిదిన్నర గంటల ప్రాంతంలో రథోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి శోభాయాత్రను తిలకించారు. పోలీసులు బందోబస్తు కల్పించారు. కార్యక్రమాల్లో మాజీ సర్పంచ్ ఎన్నం కిషన్ రెడ్డి, నాయకులు, యువకులు పాల్గొన్నారు. స్వామివారిని ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ దర్శించుకున్నారు.

చలివేంద్రం ప్రారంభం

ధర్మపురి: పట్టణంలో మున్సిపల్ కార్యాలయం వద్ద తోట సుశీలమ్మ జ్ఞాపకార్థం ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ప్రభుత్వ విప్ అడ్లూరి మంగళవారం ప్రారంభించారు.చలివేంద్రం ఏర్పాటు చేసిన తోట శంకర్‌ను అభినందించారు. కార్యక్రమంలో కౌన్సిలర్ సంతోషి, నాయకులు దినేశ్ పాల్గొన్నారు.


ధర్మపురిలో చలివేంద్రం ప్రారంభిస్తున్న ప్రభుత్వ విప్

కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర కో-ఆర్డినేటర్‌గా సత్యంరెడ్డి

మల్లాపూర్: కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర కో–ఆర్డినేటర్‌గా మండలంలోని ముత్యంపేటకు చెందిన వాకిటి సత్యంరెడ్డిని నియమిస్తూ రాష్ట్ర అధ్యక్షుడు సుంకేట అన్వేష్‌రెడ్డి ఉత్తర్వులు జారీ చేశారు. రైతుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తానని సత్యంరెడ్డి తెలిపారు.


సత్యం రెడ్డి

కాంగ్రెస్‌లో చర్చనీయాంశంగా సత్యంరెడ్డి వ్యవహారం

- ఒక వర్గం ఒత్తిడితో జిల్లా పదవి నుంచి తొలగింపు
- మరోవర్గం అండతో రాష్ట్రస్థాయి పదవి

మెట్‌పల్లి: కోరుట్ల కాంగ్రెస్‌లో వాకిట సత్యంరెడ్డి వ్యవహారం చర్చనీయాంశమైంది. కాంగ్రెస్ కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షుడిగా ఉన్న ఆయనను పార్టీలోని ఓ వర్గం తొలగిస్తే.. మరో వర్గం అదే సెల్‌కు రాష్ట్ర జాయింట్ కో–ఆర్డినేటర్‌గా నియమించడం చర్చకు దారితీసింది. ఎన్నికల సమయంలో సత్యంరెడ్డి కాంగ్రెస్‌కు పని చేయలేదని, జువ్వాడి సోదరులను దూషించారనే ఆరోపణలపై ఆయనకు ఇటీవల పీసీసీ క్రమశిక్షణ కమిటీ నోటీసు జారీ చేసింది. దీనిపై కమిటీ ఆయన నుంచి సంజాయిషీ తీసుకుంది. అయినా ఎలాంటి చర్యలూ చేపట్టకపోవడం జువ్వాడి వర్గానికి ఆగ్రహం తెప్పించింది. పార్టీ పెద్దలపై ఒత్తిడి తెచ్చి ఆయనను కిసాన్ సెల్ అధ్యక్ష పదవి నుంచి తొలగించారు. ఆయన స్థానంలో మాజీ జెడ్పీటీసీ ఎలాల జలపతిరెడ్డిని నియమించేలా పావులు కదిపారు. ఈ చర్యను తీవ్రంగా పరిగణించిన కల్వకుంట్ల సుజీత్‌రావు వర్గం వెంటనే ఆయనకు అదే విభాగంలో రాష్ట్ర జాయింట్ కో–ఆర్డినేటర్ పదవి ఇప్పించి తమ పట్టును చాటారనే అభిప్రాయం వ్యక్తమవుతోంది.

కిసాన్ న్యాయ్ గ్యారంటీతో రైతులకు మేలు

మల్లాపూర్: కాంగ్రెస్ ప్రకటించిన కిసాన్ న్యాయ్‌తో రైతులకు మేలు చేకూరుతుందని సత్యంరెడ్డి తెలిపారు. పీసీసీ ఫిషర్మెన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రుత్త నారాయణ, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు కొమ్ముల చిన్నారెడ్డి ఆయనను మర్యాదపూర్వకంగా కలిశారు. ఐదు గ్యారంటీలు రైతులకు ఉపయోగపడతాయని పేర్కొన్నారు.

ఎన్‌ఎస్‌యూఐ ఆవిర్భావ వేడుకలు


కేక్ కట్ చేస్తున్న ఎన్‌ఎస్‌యూఐ నాయకులు

కొండగట్టు: కొడిమ్యాల మండల కేంద్రంలో మంగళవారం ఎన్‌ఎస్‌యూఐ ఆవిర్భావ వేడుకలు జిల్లా అధ్యక్షుడు సాదుల వినయ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి చేసి మాట్లాడారు. రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో ఎంపీ అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించేందుకు ఎన్‌ఎస్‌యూఐ నాయకులు కష్టపడి పనిచేయాలన్నారు. కార్యక్రమంలో మండల వర్కింగ్ ప్రెసిడెంట్ గడ్డం జీవన్‌రెడ్డి,నాయకులు తాళ్లపెల్లి అంజయ్య గౌడ్,విక్రమ్‌గౌడ్,జిల్లా సెక్రటరీ నిఖిల్ పాల్గొన్నారు.

జగిత్యాలటౌన్: రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపే లక్ష్యంగా ఎన్‌ఎస్‌యూఐ కార్యకర్తలు పనిచేయాలని నిజామాబాద్ ఎంపీ అభ్యర్థి, ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి పిలుపునిచ్చారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని ఇందిరాభవన్‌లో జరిగిన ఎన్‌ఎస్‌యూఐ ఆవిర్భావ వేడుకల్లో కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. కార్యక్రమంలో జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు విజయలక్ష్మి, బల్దియా చైర్‌పర్సన్ అడువాల జ్యోతి, టీపీసీసీ ప్రచార కమిటీ మెంబర్ రఘువీర్‌గౌడ్, నాయకులు పాల్గొన్నారు.

పీఆర్‌టీయూటీ ఆవిర్భావ వేడుకలు

మెట్‌పల్లి: పీఆర్‌టీయూ తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను పట్టణంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. యూనియన్ కార్యాలయంలో జిల్లా అధ్యక్షుడు గాదె నర్సింగరావు జెండా ఆవిష్కరించి మాట్లాడారు. ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి యూనియన్ నిరంతరం ఉద్యమిస్తుందన్నారు. కార్యక్రమంలో నాయకులు రాజు జాదవ్, ముత్యపు నాగన్న,మహేశ్, యాదగిరి, సంతోష్, వేణు, రాజేంద్రప్రసాద్ తదితరులున్నారు.


బెల్ట్‌షాప్‌పై పోలీసుల దాడి

కథలాపూర్: మండలంలోని దూలూర్‌లో పిడుగు పెద్ద గంగారెడ్డి అక్రమంగా నిర్వహిస్తున్న బెల్ట్ షాపుపై మంగళవారం పోలీసులు దాడిచేశారు. అతడి వద్ద రూ. 14 వేలు విలువగల మద్యంను స్వాధీనం చేసుకుని, కేసు నమోదు చేసినట్లు ఎస్సై నవీన్‌కుమార్ పేర్కొన్నారు.

కార్యకర్తలకు అండగా ఉంటా

రాయికల్: కాంగ్రెస్ పార్టీలో చేరిన ప్రతి ఒక్కరికీ అండగా ఉంటానని ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి అన్నారు. రాయికల్ పట్టణానికి చెందిన బీజేపీ నాయకుడు కట్ట నర్సయ్య, బీఆర్ఎస్‌కు చెందిన పల్లికొండ గంగాధర్, శంకర్, రమేశ్, నర్సయ్య, తాట్లవాయికి చెందిన మాజీ సర్పంచ్ మల్లేశం, మోహన్‌రెడ్డి, బద్ది కిరణ్ ఆధ్వర్యంలో సుమారు 50 మంది కార్యకర్తలు మంగళవారం ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు.

అలరించిన ఉగాది కవి సమ్మేళనం


కవులను సన్మానిస్తున్న నిర్వాహకులు

కోరుట్ల: పట్టణంలోని సి. ప్రభాకర్ స్మారక గ్రంథాలయంలో స్వేచ్ఛా సాహిత్య, సామాజిక సేవా సంస్థ ఆధ్వర్యంలో మంగళవారం కవి సమ్మేళనం నిర్వహించారు. ఇలాంటి కార్యక్రమాలు, కవులు, రచయితల్లో నూతనుత్తేజం నింపుతాయని వక్తలు పేర్కొన్నారు. తమ కవితలను చదివి వినిపించారు. అనంతరం కవులను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో స్వేచ్ఛా సాహిత్య, సామాజిక సేవా సంస్థ ప్రతినిధి రాస భూమయ్య, కవులు, నాయకులు పాల్గొన్నారు.